క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న వెంకటయ్య

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ఆర్జీ–1 జీఎం ఆఫీసు వద్ద గల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని సింగరేణి సీఅండ్ఎండీని కోరామని తెలిపారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన సింగరేణి యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం దళిత ఉద్యోగుల హక్కుల రక్షణకు అసోసియేషన్‌కు అండగా ఉండి సహకరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గంగారపు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ, లీలాదేవి, శంకర్‌బాబు నాయక్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, డీజీఎం కిరణ్‌కుమార్, అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మోహన్, నాయకులు రాంచందర్, కృష్ణ, దేవేందర్, అనిల్, శంకర్, స్వప్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న గాదె సుధాకర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లిలో శనివారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ ప్రారంభించారు. ఇందులో రూ.4లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మాణం, రూ.3.60 లక్షలతో డ్రైనేజీలు, రూ.50లక్షలతో పోచమ్మ గుడి నుంచి పెద్దరాపు వరకు సీసీరోడ్డు నిర్మాణం, రూ.15లక్షలతో శ్మశాన వాటిక వద్ద సీసీరోడ్డు నిర్మాణం, రూ.7.50లక్షలతో మిషన్ భగీరథ పైపులైన్ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రతినిధులు మర్రి రాజ్‌కుమార్, మంథెన రాజయ్య, ఐలవేణి అనసూర్య, లక్ష్మి, పిట్టల మంజుల, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంథెన మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పులేటి పవన్, ఐలవేని భీమయ్య, గెల్లు కుమార్, మేర్గు రవి, నంది సంతోష్ ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



ఉపకరణాలు అందిస్తున్న మండల విద్యాధికారి

ధర్మారం: మండల కేంద్రంలోని విద్యావరుల కేంద్రంలో శనివారం సమగ్ర శిక్ష, అలీంకో సహకారంతో దివ్యాంగ పిల్లలకు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ ఉపకరణాలు పంపిణీ చేశారు. మండలంలోని నాయకంపల్లికి చెందిన మైనేని స్వాతికి క్యాలిపర్స్, ఎర్ర కృషగ్నకు ఇయరింగ్ ఎయిడ్, పెర్కపల్లికి చెందిన పిట్టల కీర్తనకు ఇయరింగ్ ఎయిడ్, రామయ్యపల్లికి చెందిన మార్క రక్షితకు బ్రెయిలీ కిట్ అందించారు. ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్ ఉన్నారు.

లక్ష్మణ్‌కుమార్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

ధర్మారం: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించారు. ధర్మపురిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మెట్‌పల్లి నరేశ్ ఆధ్వర్యంలో సన్మానించారు. నాయకులు నేరెళ్ల మధు, ప్రదీప్, కుమ్మరి మహేశ్, మల్లేశం, గంగాధర హన్మయ్య, న్యాతరి రవీందర్, నాంపల్లి, కుమ్మరిబాబు, హన్మయ్య ఉన్నారు.

సీతారామ సేవాసదన్ అధ్యక్షుడిగా హరిబాబు

మంథని: మంథనిలోని శ్రీసీతారామ సేవాసదన్‌కు కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేపీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా దుద్దిల్ల గణపతి, కోశాధికారిగా అంబరీష్ రావు, సంయుక్త కార్యదర్శిగా పల్లి ప్రహ్లాద్, కార్యవర్గ సభ్యులుగా సువర్ణ మహదేవ్, గట్టు ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లిరూరల్: రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు బసంత్‌నగర్ ఎస్సై స్వామి, పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఆటోరిక్షా వెనకభాగంలో ఫ్లెక్సీపై సైబర్ నేరాల నియంత్రణకు పాటించాల్సిన పద్ధతులను వివరించేలా ముద్రించిన పోస్టర్‌ను అంటించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



సుల్తానాబాద్ ప్రభుత్వ హైస్కూల్‌లో..



కాల్వశ్రీరాంపూర్: తారుపెల్లి పాఠశాలలో..



పెద్దపల్లిరూరల్: వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్



గోదావరిఖనిటౌన్: కృష్ణవేణి పాఠశాలలో..



ధర్మారంలో వేడుకలు



జూలపల్లి: వెంకట్రావుపల్లె పాఠశాలలో..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ప్రైమరీ స్కూల్‌లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు జరిగాయి. వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ మమతారెడ్డి పాల్గొని పూజలు చేశారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూల్లో ముందస్తు ఉగాది పండుగ సంబరాలు నిర్వహించారు. పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం శారద, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ సాదిక్ పాషా బాబా, ప్రిన్సిపాళ్లు కమలాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. టీచర్లు సంపత్, కిరణ్, స్రవంతి, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెక్రెడ్ హార్ట్ పాఠశాల, కృష్ణవేణి పాఠశాలల్లో ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. విద్యాలయాల్లో ఉగాది పచ్చడి తయారీ, పంచాంగ శ్రవణం వినిపించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజ, కిష్టవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సెక్రెడ్ హార్ట్ పాఠశాల కరస్పాండెంట్ మరియా గోరేటి, ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరి పాల్గొన్నారు.

ధర్మారం: మండలంలోని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల, ధర్మారంలోని సాందీపని పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. రచ్చపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సముద్రాల వంశీ మోహనాచార్యులు, సాందీపని పాఠశాల చైర్మన్ పుస్కూరి రామారావు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

రామగుండం: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ శనివారం రాత్రి టీటీఎస్ అంతర్గాంలో నూకాంబిక పోచమ్మ తల్లి జాతరకు హైదరాబాద్ నుంచి వస్తున్నారు. ఈక్రమంలో అంతర్గాం మండల కేంద్రం సమీపంలో బైక్‌పై వెళ్తుండగా ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రగాయాలపాలయ్యాడు. అంతర్గాం వైపు వస్తున్న ఎమ్మెల్యే బాధితుడిని గుర్తించి స్థానికంగా ప్రథమ చికిత్స చేయించి 108ను పిలిపించి మెరుగైన వైద్యసేవల నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ఘటన స్థలంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ముగిసిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లోని చంపాపేటలో ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని 4రోజులుగా గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులు శనివారం దీక్ష విరమించారు. హెచ్ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, న్యాయవాదులు నడిపల్లి కిషన్‌రావు, చందాల శైలజ, సాన మురళి, రజిత, గోలి తిరుపతిరావు, డి.కిరణ్, గోసిక ప్రకాశ్, మహేందర్, గోపాల్‌రెడ్డి, ఏజీపీ సౌజన్య, ఇరుగురాల మహేందర్, ఉమర్, మేడ చక్రపాణి, సిరిగ సంజయ్‌కుమార్, పంగ శంకర్, చంద్రశేఖర్, మురళీధర్ యాదవ్, బోడ సమ్మయ్య, నూతి సురేశ్, ఎంచర్ల మహేశ్ ఉన్నారు.



దీక్షా శిబిరంలో న్యాయవాదులు

డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి

ధర్మారం: వేసవిలో డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి గౌతం కుమార్ సూచించారు. మండలంలోని బంజేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామస్తులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండ తీవ్రంగా ఉండే సమయంలో ప్రయాణాలు చేయొద్దని, ఎక్కువగా తెల్లని దుస్తులు ధరించాలన్నారు. రైతులు వాటర్ బాటిళ్లు వెంట తీసుకెళ్లాలన్నారు. గ్రామస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఏఎన్ఎం రాజమణి, స్వరూప పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

సంక్షిప్త వార్తలు

• ఎస్సారెస్పీ కాలువలో చిన్నారి గల్లంతు

రామగిరి: మండలంలోని కల్వచర్ల ఎస్సారెస్పీ కాలువలో శనివారం రెండేళ్ల చిన్నారి గల్లంతయ్యింది. ఒడిషాలోని అంగుల్ జిల్లాకు చెందిన దాస్‌సాగర్ ఏడు నెలల నుంచి ఎస్‌బీకే బ్రిక్స్ ఇండస్ట్రియల్‌లో పని చేస్తున్నాడు. బ్రిక్స్‌లో సాగర్ దంపతులు పని చేస్తుండగా సాగర్ కూతుళ్లు ఇద్దరూ రోడ్డుపై ఆడుకుంటూ కాలువ వైపు వెళ్లారు. ఈక్రమంలో చిన్నకూతురు దాస్‌గెల్సి(2) ప్రమాదవశాత్తు అందులో పడిందని పెద్దకూతురు సాగర్‌కు తెలిపింది. కుటుంబ సభ్యులు కాలువ వైపు గాలించినా ఆచూకీ దొరకలేదని ఎస్సై చంద్రకుమార్‌కు ఫిర్యాదు చేశారు. కాలువ నీరు అధికంగా రావడంతో చిన్నారి ఆచూకీ దొరకడం లేదని ఎస్సై తెలిపారు. గుండారం రిజర్వాయర్ వచ్చే కాలువ నీరు ఆపాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశామని చెప్పారు.

• తిరుపతికి పొలిటికల్ లెజెండ్ అవార్డు

మంథని: మంథనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బూడిద తిరుపతి జాతీయ స్థాయి పొలిటికల్ లెజెండ్ అవార్డు అందుకున్నారు. కరీంనగర్ కళాభారతి ఆడిటోరియంలో కంటి నరసయ్య దొర చారిటబుల్ ట్రస్ట్, విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బూడిద తిరుపతి అవార్డు అందుకున్నాను.

• పరీక్ష కేంద్రం తనిఖీ

ఎలిగేడు: మండల కేంద్రంలోని పది పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ రాజయ్య శనివారం తనిఖీ చేశారు. సీఎస్ రమేశ్, డీవో శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

• కరెంట్‌షాక్‌తో మూడు గొర్రెలు మృతి

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో కొత్తపల్లి గ్రామానికి వెళ్లే దారిలో కరెంట్ షాకుతో మూడు గొర్రెలు మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి మండలం కుమ్మరికుంటకు చెందిన గొర్రెల కాపరులు రాజయ్య, ఎల్లయ్య గొర్లకు మేతకోసం కన్నాలకు వలస వచ్చారు. అయితే కొత్తపల్లి గ్రామానికి వెళ్లే దారి వద్ద కాలువలో నీరు తాగేందుకు గొర్రెలు వెళ్లాయి. అయితే అప్పటికే తెగిపడిన ఎల్‌టి లైన్ విద్యుత్ తీగ కాలువలో పడి ఉండడంతో గొర్రెలు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో దాదాపు రూ.30వేల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

• ఆలయ పరిసరాలు శుభ్రం

సుల్తానాబాద్: పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్ద మున్సిపల్ కార్మికులు శనివారం పరిసరాలను శుభ్రం చేశారు.

జూలపల్లిలో ఇఫ్తార్



ఇఫ్తార్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

జూలపల్లి: రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాలులో ముస్లింలకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విందులో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సయ్యద్ అక్బరుద్దీన్, రఘువీర్‌సింగ్ పాల్గొన్నారు.

బసంత్‌నగర్‌లో..

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని జామామసీదులో ముస్లింలకు శనివారం డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు చిలగాని రాజేశం, బడుగు మహేందర్, తలారీ శంకర్, ముస్త్యాల రత్నాకర్, షబీర్, ముస్తాక్, తౌఫిక్, గౌస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సివిల్ రైట్స్‌డే



కాల్వశ్రీరాంపూర్: వెన్నంపల్లిలో సివిల్ రైట్స్ డే

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో శనివారం రెవెన్యూ అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. జూనియర్ అసిస్టెంట్ జహీద్ పాషా, నాయకులు శ్రావణ్, శ్యామ్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్ఐ జయలక్ష్మి, కార్యదర్శి పున్నయ్య, సీఆర్పీ లక్ష్మీనారాయణ, అంబేడ్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని లొంకకేసారంలో సివిల్ రైట్స్‌డే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గిర్దావర్ మహేశ్‌బాబు, ఏఎస్సై ఈ.స్వామి, ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేశ్, బూడిద ఓదెలు, రామగిరి రమేశ్, కార్యదర్శి మహేందర్, పల్లె దవాఖానా వైద్యులు డా.దేవేందర్, ఏఎన్ఎం తిరుమల పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు



జ్యోతినగర్: రాములోరి కల్యాణం కోసం ఎన్టీపీసీ రామగుండంకు చెందిన మహిళలు గోటితో తలంబ్రాలు ఒలుస్తున్నారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన దుబ్బాసి సరోజన–లింగయ్య దంపతులు పండించిన వడ్లను రాములోరి కల్యాణానికి పంపించేందుకు మహిళలు గోటితో తలంబ్రాలను ఒలుస్తున్నారు. ఏప్రిల్ 6న జరగనున్న రాములోరి కల్యాణం కోసం భద్రాచలానికి తలంబ్రాలు పంపించనున్నారు. మాధవి, శ్రీదేవి, కేతమ్మ, మధునమ్మ, వజ్రమ్మ, సంధ్యారాణి, సునీత, చల్లా లత, సుజాత, భాగ్యలక్ష్మి, పద్మారాణి, లావణ్య, ప్రమీల, మమత పాల్గొన్నారు.



సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లోని మినీ కలెక్టరేట్లో ఉన్న తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. పైకప్పు ఎప్పుడు కూలి మీద పడుతుందోనని అధికారులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అనేక ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో వర్షాకాలంలో అధికారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో ఫైల్స్ తడవకుండా భద్రపరచడానికి గతంలో పనిచేసిన తహసీల్దార్ మూడు గదులకు మరమ్మతు చేయించారు. నాయబ్ తహసీల్దార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్ గది, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉపయోగించే గదులు శిథిలావస్థకు చేరాయి. కొత్త భవనం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఉత్పత్తి లక్ష్యం దిశగా ముందుకు సాగాలి

గోదావరిఖని: విశ్వావసు నామ సంవత్సర ముందస్తు ఉగాది వేడుకలను శనివారం జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్జీ–2 జీఎం వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులకు ఉగాది పచ్చడి, భక్షాలు అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 98శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించామని, రాబోయే రోజుల్లో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జీగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ప్రాజెక్టు అధికారి నెహ్రూ, ఎస్ఓటూ జీఎం రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, పర్సనల్ డీజీఎం ఎస్.అనిల్‌కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్యదేశాయి, ఫైనాన్స్ డీజీఎం వెంకటరామచంద్ర, బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



ఉగాడి పచ్చడి అందిస్తున్న జీఎం వెంకటయ్య

రికార్డు స్థాయి బొగ్గు రవాణా

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1పరిధిలోని సీఎస్పీ నుంచి రికార్డుస్థాయి బొగ్గు రవాణా చేసినట్లు జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆరు రేకుల ద్వారా సుమారు 24,068 టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. మార్చి రవాణా లక్ష్యం 4,74,300 టన్నులకు గాను 28వ తేదీ నాటికి 4,81,850 టన్నులు రవాణా చేసి వార్షిక లక్ష్యాలను సాధించిన సీఎస్పీ ఉద్యోగులకు జీఎం అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి బొగ్గు రవాణా లక్ష్యాల సాధనలో రికార్డు నెలకొల్పాలన్నారు.



జీడీకే–1 సీఎస్పీ

నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో సాధించాలి

రామగిరి: నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో సాధించాలని ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఏపీఏ గనిని శనివారం ఆయన సందర్శించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించడానికి తీసుకుంటున్న చర్యలను ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బోల్టర్ మైనింగ్, లాంగ్‌వాల్ పనులపై చర్చించారు. లాంగ్‌వాల్ సాల్వెజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించాలన్నారు. లక్ష్యసాధనకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు చేశారు. ఎస్ఓటూ జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, డీజీఎం కె.జనార్దన్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న జీఎం నాగేశ్వరరావు

ప్రతీ హిందువు ఇంటిపై కాషాయ జెండా ఎగరాలి

సుల్తానాబాద్: ప్రతీ హిందూ ఇంటిపై కాషాయ జెండా ఎగరాలని బీజేపీ నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ కోరారు. పట్టణంలోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటా జెండా ఆవిష్కరించారు. హిందువుల ఐక్యత చాటడానికి ప్రతీ ఒక్కరి ఇంటిపై జెండా ఎగురవేయాలన్నారు. తుమ్మ రాజ్‌కుమార్, హిందూ వాహిని నాయకులు కామని రాజేంద్రప్రసాద్, బండారి సూర్యం, కందునూరి కుమార్, ఎనగందుల మల్లేశం, శెట్టి శ్రీనివాస్, రామిడి రవి, రాపోలు ధర్మేందర్, బ్రహ్మాచారి, వైద్య లక్ష్మణ్, సంతోష్ పాల్గొన్నారు.



జెండాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

బ్యాండ్ వృత్తిదారులను కళాకారులుగా గుర్తించాలి

సుల్తానాబాద్: బ్రాండ్ వృత్తిదారులను ప్రభుత్వం కళాకారులుగా గుర్తించాలని బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్‌లో ఏప్రిల్ 8న నిర్వహించే 2వ జిల్లా మహాసభలకు సంబంధించిన శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వృత్తిదారులకు ఉచిత బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని, వృత్తిదారులకు ఈఎస్ఐ సౌకర్యం, సబ్సిడీపై రుణాల నుంచి బ్యాండ్ పరికరాలు కొనుగోలు చేసేలా చూడాలని విన్నవించారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ మండల బ్రాస్ బ్యాండ్ అధ్యక్షుడు బూరుగు శ్రీకాంత్, కోశాధికారి గోపాల్, కార్యదర్శి అజ్జు, జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగయ్య, మల్లయ్య ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న హుస్సేన్